VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

విశాలాంధ్ర

సంబంధ్ర

Regd No. H.203

సంపుటి 15 సంచిక 313] విజయవాడ 16-2-1966 బుధవారం [4 పేజీలు 10 పైసె

ఎక్కువ కాంతివంతమైనది
ఎక్కువ కాలం మన్నుతుంది
బెంగాల్ లాంపు
ఆంధ్రప్రదేశ్‌కి సోల్ ఎజెంట్లు
జి ఎ పరశురాం అండు కో.
బెంగాల్ హౌస్
నిలోఫర్ హాస్పిటల్ రోడ్
లకిడి కా పూల్ హైదరాబాద్.

గుణము పొడుపు
లక్షలాదులు సుపయోగించు
బాధారణము పాకెట్టు తీపు ఉప్పు
సంజీవ్ గారుడు పంచ్ పాడ్
సమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అటమంటోన్ నరముల బలవృద్ధి టానిక్
బుబులా ఆరోగ్యమును వృద్ధిపరచును
బ్రుంగామలక తైలము
సాల్ సర్కిట్: యునైటెడ్ కెమికల్ వర్క్స్ మదరాసు, హైదరాబాద్, విజయవాడ, బెజవాడ

మా పాఠకులుగా నుండుటకు మీకిష్టమేనా ?

లోక్‌సభలో అరగంటసేపు కేంద్ర ఆహారమంత్రికి ఉక్కిరిబిక్కిరి

తప్పుడు లెక్కలతో దేశాన్ని పెడమార్గం పట్టిస్తున్నందుకు పలువురు సభ్యుల తీవ్ర విమర్శ

వాయిదా తీర్మానం త్రోసివేత

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15

కడుపుకట్టం హెచ్చింపు, బోనస్, వేతనాలస్కేళ్ళ పునర్నిర్ణయం మున్నగు కోర్కెల సాధనకు ఆర్. టి. ఉద్యోగులు పాటిస్తున్న నిరాహారదీక్షను గురించి చర్చించాలని కోరుతూ నేటి శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి, శ్రీ తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ త్రోసివేశారు.

నిరాహారదీక్ష అనే అంశం వాయిదా తీర్మానానికి ప్రాతిపదిక కాదని లోక్‌సభ స్పీకరు ఇచ్చిన రూలింగును స్పీకర్ ఈనాటి సభలో ఉదహరించారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి గుడుమూర్తి తెలిపారు.

ముఖ్యమంత్రుల సమావేశంలో బిజూపట్నాయక్

రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా వ్యంతరం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15

ఆహార సమస్యపై జరిపిన ఇక్కడ జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో శ్రీ బిజూ పట్నాయక్ పాల్గొనడంపై నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా అభ్యంతరం తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయం అనంతరం శ్రీ భూపేష్‌గుప్తా ఈ విషయాన్ని లేవనెత్తుతూ శ్రీ పట్నాయక్ ఏ హోదాలో ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొన్నారో తాను తెలుసుకోగోరుతున్నానన్నారు. శ్రీ పట్నాయక్‌పై తీవ్రమైన ఆరోపణలున్నందున ఈ విషయాన్ని స్పష్టం చేయాలని శ్రీ భూపేష్ డిమాండ్ చేశారు.

శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ (జనసంఘ్) ముఖ్యమంత్రుల సమావేశంలో బిజూపట్నాయక్‌ను పాల్గొనవివ్వడం అనంగతమైన విషయం. ఈ పద్ధతిని అరికట్టకపోయినట్లయితే భవిష్యత్తులో జరిగే ఇలాంటి సమావేశాలకు శ్రీయుతులు ఎ. బి. గుప్తా, అతుల్యఘోష్‌లు పైతం ఆహ్వానించబడవచ్చు.

శ్రీ గౌరీమురహరి (యస్.యస్.పి.) ప్రభుత్వం నిర్వహించ బడుతున్నది. మంత్రులచేత కాదు. కాంగ్రెసు ప్రభుత్వంచేత

దీనిపై సైర్మన్ శ్రీ జకీర్‌హుసేన్ మాట్లాడుతూ ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం జరిగిందని అందువల్ల దీనిని ఇంతటితో విరమించాలని అన్నారు.

ప్రతిపక్ష సభ్యులతో పాటు కాంగ్రెసు సభ్యుల ఆక్షేపణ

సభనుండి వెళ్లిపోతానని స్పీకర్ హుకుంసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

దేశంలోని ఆహార పదార్థాల విషయంలో తప్పుడు లెక్కలు ప్రకటిస్తూ దేశాన్ని పెడమార్గం పటిస్తున్న కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యులు నేడు ప్రశ్నల వర్షంతో అరగంటసేపు ఉక్కిరి బిక్కిరి చేశారు

శ్రీసుబ్రహ్మణ్యం ఆహార దిగుమతులకోసం సాగిస్తున్న ఉద్యమం భారతదేశానికి తీరని తలవంపులు తెచ్చిపెట్టేదిగా వున్నదని కాంగ్రెసు సభ్యులు శ్రీ హెచ్. వి. మాథుర్ విమర్శించారు

నేడు ప్రశ్నోత్తరాల సమయంలో, ఆహార సమస్యపై లోక్‌సభలో సభ్యులిచ్చిన ప్రశ్నలన్నింటికీ ఆహార మంత్రికి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరయ్యారు.

కాంగ్రెస్ సభ్యులూ ప్రతిపక్షాలవారూ కూడా "ఆహారధాన్యాల దిగుమతి ఉద్యమం, ఆహార మండలాలు, తప్పు లెక్కల" గురించి దుయ్యబట్టారు

దాదాపు 30 నిమిషాలపాటు వరుస శేకలు, ఒకసారి పెద్దగా గొడవగోలతో నిండిపోయింది. ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఆహార దిగుమతులను, ఆహారపు ధర విధానాన్ని, సమర్థించుకుంటూ మాట్లాడారు. మధ్యలో యీ మండలాల్ని రద్దుచేయడానికి వీలు లేదని అన్నారు.

ఒకసారి సభ్యులను అదుపులో పెడితిరి అసాధ్యమని కాని పక్షి స్పీకర్ హుకుంసింగ్ వినుగులో "ఇలా అయితే తాను సభనుండి వెళ్ళిపోతానని, "సభ్యులు తమలో తాము ఈ విషయం పరిష్కరించుకోవచ్చునని అన్నారు.

గురువారం జెఎస్ కాంగ్రెస్‌లో ప్రభుత్వం ఆహారమండలాల విషయం పునః పరిశీలించడానికి ఇచ్చిన హామీని శ్రీ సుబ్రహ్మణ్యం పునరుద్ఘాటించారు.

"మండలాల ఏర్పాటువల్ల కలే దిక్కులను సాధ్యమైనంత తగ్గించేటట్లు చూస్తాం, వర్షం ప్రకారం ఒక మండలం నుండి మరో మండలానికి ఆహార ధాన్యాల సరఫరా జరిగేటట్లు చూస్తాం" అని శ్రీ కర్యాయికి సమాధానంగా చెప్పారు మండల విధానం చిక్కుడు తెచ్చి పెట్టాయని తాను అంగీకరించనన్నారు.

ఆహార ధాన్యాల అవసరాలపై ప్రశ్నలు సమస్య వేసిన కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెచ్ వి మాథుర్‌ను దాలసుంది సభ్యుడు బలపర్చారు

దేశంలో ఏ సంవత్సరంకూడా నేకరించని గోధుమకన్న మూడు రెట్లు గోధుమను మన దేశం దిగుమతి చేసికొనగా, ఇంకా గోధుమ మండలాలు ఆట్టిపెట్టడంలో విచిత్రం ఏమున్నదని శ్రీ మాథుర్ ప్రశ్నించారు.

ఈనాడు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంలాగా అత్యగౌరవమున్న ఏ దేశమైనా ఇలా ఆహార పదార్థాల దిగుమతికి ప్రయత్నించినట్లు ప్రపంచంలో జ్ఞానకమున్నంతవరకు ఏమైనా ఉదా లను అందజేస్తున్నారు

హరణ ఇవ్వగలరా అని ఆయన ఆహార మంత్రిని ప్రశ్నించారు.

సభ్యుడు "లేదు లేదు" అంటూ శేకలు వేశారు. ప్రకృతి సిద్ధమైన అవాంతరం ఏర్పడినప్పుడు అంతర్జాతీయ కూటమి నుండి సహాయం అర్థించడంలో "అప్రతిష్ఠారావస్తునది" ఏదీ లేదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈ సంవత్సరం అనావృష్టి మున్నెన్నడూ లేనంతగా వుందని అన్నారు పరిస్థితి నెదుర్కొడానికి అన్ని చర్యలూ మనం తీసుకోవాలి" అని ఆయన అన్నారు.

ఆహారమంత్రి తప్పు ప్రాతిపదికపై లెక్కలిస్తారని ప్రతిపక్ష సభ్యుడు శ్రీ ఎస్ యు గుప్తా అన్నారు. ప్రభుత్వం లెక్కలను ఏ ప్రాతిపదికపై వేస్తున్నదని అడిగారు దానిపై వేరే ప్రశ్నవేస్తే సమాధానం చెబుతానని ఆహారమంత్రి అన్నారు.

అంతకుముందు సహాయమంత్రి శ్రీ పి. గోవిందమేనన్ 1966 లో కోటి టన్నుల, కోటి 20 లక్షలటన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనడానికి ప్రయత్నం జరుగుతుందని చెప్పారు, అధికోత్పత్తి కార్యక్రమాలద్వారా రాబోయే సంవత్సరం 88 లక్షల ఎకరాల భూమి అదనంగా సేద్యం చేయబడుతుందని అన్నారు.

ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 1964-65 లో పోల్చితే 1965-66 లో మొత్తం ఎన్ని ఆహార సరుకులు కొరత 1 కోటి 35 లక్షల టన్నులు దాటుతుందని అన్నారు.

భారత్‌కు 460 వేల పౌండ్ల సాయానికి ఇటలీ రేడియో విజ్ఞప్తి

రోమ్, ఫిబ్రవరి 14

ఆహార కొరతతోవున్న భారతదేశానికి 460 వేల పౌండ్ల విలువ గల సహాయం చేయవలసిందిగా ఇటలీ ప్రభుత్వ రేడియో కార్పొరేషన్ ఇటలీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ఇటలీలోని ప్రజలందరూ తమ సహాయం ఇవ్వడానికి ముందుకు వస్తారని ఆశిస్తున్నట్లు రేడియో ప్రకటించింది.

లోక్‌సభలో వాయిదా తీర్మానానికి సమ్మతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కేరళలో ఆహార పరిస్థితిపై వాయిదా తీర్మానాన్ని చర్చించేందుకు లోక్‌సభనేడు అనుమతించింది. చర్చ సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుంది.

స్వతంత్రసభ్యుడు ప్రకాశ్ వీరభద్ర ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని 50 మందికి పైగా సభ్యులు బలపర్చారు.

ఈ ప్రతిపాదనను అవసరమైనంతమంది బలపరచనందున, దీనిపై చర్చ సాయంత్రం జరుగుతుందని స్పీకర్ హుకుమ్‌సింగ్ ప్రకటించారు.

కేరళలో ఆహార సమస్య విషయంలో తరిపాలన పూర్తిగా విఫలమైంది" అని కాశ్మీర్ సంతతిలో పేర్కొన్నారు.

కేరళ ఆహార పరిస్థితిపైనా, దీనిపై రేపన్‌కోతను విరమణగా జరిగిన కేరళబంద్ గురించి తనకు 10 నిముషాలు తీర్మానాలు అవకాశమని ప్రశ్నోత్తరాలసమయం ముగిసిన వెంటనే స్పీకరు తెలిపారు.

ఈ తీర్మానంలో పేర్కొన్నట్లుగా కేరళలో పరిస్థితిని ఎదుర్కొనడంలో ప్రభుత్వం విఫలమైనదేమో తెల్పవలసినదిగా స్పీకర్ ఆహార

(మిగతా 5 వ పేజీలో)

భూమిశిస్తు చట్టాల క్రోడీకరణ బిల్లు

మరునటి శాసనసభ సమావేశం నాటికి తయారు కావచ్చునని రెవిన్యూమంత్రి

హైదరాబాద్, ఫిబ్రవరి 15

భూమిశిస్తు సంబంధించిన చట్టాలన్నింటికీ ఒక సమగ్రమైన చట్టంగా మార్చి, ఆ బిల్లును వచ్చే శాసనసభ సమావేశం ముందు సంతరించడం జరుగుతుందని మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి యీరోజు శాసన సభలో శ్రీయుతులు అత్తలూరి నరసింహారావు, పంగా నరసయ్యగారు గార్లడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ గిరిప్రసాద్ అడిగిన ఒక ఉప ప్రశ్నకు జవాబు ఇస్తూ పైబిల్లు గెజిట్ ప్రకటన ఇంతవరకు జరుగలేదనీ అది ప్రస్తుతం లా కమిషన్‌వారి పరిశీలనలో వుందనీ, అది తమకు దానిని ప్రభుత్వం పరిశీలించి జరుపుతుందనీ చెప్పారు, ఈ బిల్లును బహుశా వచ్చే శాసనసభ సమావేశంలో ప్రవేశపెట్టడం సాధ్యపడవచ్చు. అన్నారు.

శ్రీఅడుదులానుదంద్రారెడ్డిగారు అడిగినదానికి సమాధానమిస్తూ ఆంధ్ర ప్రాంతంలో రెవిన్యూబోర్డు స్టాండింగ్ ఆర్డర్ల మేరకూ, తెలంగాణాలో హైదరాబాద్ లాండ్ రెవిన్యూ చట్టం మేరకూ, రెవిన్యూ కనూన్లు జరుగుతున్నవనీ, యీ వ్యత్యాసాన్ని సరిచేయడం కూడా సమగ్రమైన శాసనంయొక్క ఉద్దేశమని చెప్పారు.

రు 80 లక్షల రెవిన్యూ గల్లంతు

ప్రశ్నోత్తరాల వ్యవధిలోనే శ్రీ అడుదుల రామచంద్రారెడ్డి, శ్రీ వి కె అబినాయుడు రెవి, మరికొందరు కలసి నిజామాబాద్ జిల్లాలో గ్రామాల కాదులు, కొండలు తహసీల్దార్‌తోనూ, రెవిన్యూ ఉద్యోగులతోనూ పోగు కూడి 80 లక్షల రూపాయల మొత్తాన్ని దుర్వినియోగ పరచిన ఒక ఉదంతాన్ని పేర్కొన్నారు.

పై అంగారు పేర్కొంటూ గత నవంబరులో అక్కడకు వెళ్ళి సమస్యకి ఒక మెమొరాండం అందచేయ జరిపిన మంత్రి చెప్పారు జిల్లాలోనే తమ పి. ఏ. ద్వారా విచారణ జరిపించి యీ అక్రమ వివరాలు తెలిసినట్లు

విశాలాంధ్ర

కావాలని కల్పిస్తున్న కొరత వాతావరణం

రాష్ట్రపతి ప్రసంగం, ప్రభుత్వ విధానాల ప్రతిబింబం. విధానానికి ప్రసంగంతయారు చేయటంలో వ్యక్తిగతంగా రాష్ట్రపతికి బాధ్యత ఉండదు. ప్రభుత్వవిధానాలను ప్రకటించే ప్రముఖ వ్యక్తిమాత్రమే రాష్ట్రపతి.

ఆ దృష్ట్యా రాష్ట్రపతి ప్రసంగాన్ని పరిశీలించినపుడు దేశం ఎదుర్కొంటున్న అతిక్లిష్టమైన ఆహార, ఆర్థిక పరిస్థితుల పరిష్కారానికి ప్రభుత్వం ఏఒక్క చర్యను తీసుకోటానికిసిద్ధంగా లేదని, స్పష్టమౌతున్నది.

దేశం నేడెదుర్కొంటున్న సమస్యల స్వరూపాన్ని వివరించేదిగా కాక, మరుగు పరిచేదిగామాత్రమే రాష్ట్రపతి ప్రసంగం ఉన్నది

ప్రతిపక్షాలవారితో మాటాడుతూ, ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం ఇచ్చిన లెక్కలు, అంతకుముందు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీలో ప్రసంగిస్తూ కొత్త పథకాలను చేపట్టేదానికంటే పాత పథకాలను అమలు జరపటం ముఖ్యమని ప్రధాని ఇందిరాగాంధీ చేసిన ప్రకటన, ఇవన్నీ చూసినపుడు ఇకముందు ప్రభుత్వం అవలంబించనున్న విధానాలు బోధపడగలవు.

దేశంలోని ఆహారకొరతను, కావాలనిఅతిశయోక్తులతో వర్ణించటం ప్రభుత్వ విధానాలన్నిటికీ కీలకం - 1 కోటి టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుంటేచాలని, కొరత పరిస్థితిని గడిచి గట్టెక్కలేమని శ్రీ సుబ్రహ్మణ్యం పదేపదే ప్రకటిస్తున్నారు.

దేశంలో ధాన్యం విల్వదారులవద్ద ఉన్న ధాన్యాన్ని వెలికి తీయటానికి ఏచర్యలూ ప్రభుత్వంతీసుకోవటంలేదు. పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రాలలో మినహా గుత్తధాన్య సేకరణలేక కడుపుతో బాధపడుతున్న కేరళలోనైనా ప్రభుత్వం గుత్తధాన్య సేకరణ కార్యక్రమాన్ని స్వీకరించిందా అంటే లేదు.

రాష్ట్రప్రభుత్వానికి ఈ విషయమ సలహా ఇస్తున్నామని మాత్రం జైపూర్ కాంగ్రెసులో శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు గుత్త ధాన్యసేకరణకు తమకు అభ్యంతరంలేదని, కేరళ కాంగ్రెసు నాయకుడు స్టీఫెన్ అన్నారు. అంటేగాని, కేంద్ర, కేరళ కాంగ్రెసు నాయకులేవ్వరూ, గుత్తధాన్య సేకరణ కార్యక్రమాన్ని చేపట్టటం తమ ప్రధాన కర్తవ్యమని గుర్తించటం లేదు. ఏలి మెడలో గంట కట్టడానికి ఉభయులకూ సాహసంలేదు. ధాన్యం విల్వదారులు దొంగ వ్యాపారస్తులు కాంగ్రెసుపార్టీ వర్గ బంధువులైనా వారిపై చేయవేసే రాయి ఎన్నికలలో తమ భవిష్యత్తు ఏ మౌతుందో?

పార్టీ స్వార్థపరిధికి మైన ఈ ఏకైక దృష్టి కాంగ్రెసు నాయకత్వాన్ని ఆవహించింది కేరళలోనూ ఇతరరాష్ట్రాలలోనూ గుత్త ధాన్యసేకరణకు ప్రభుత్వం పూనుకుని సత్రమ పంపిణీ బాధ్యతతీసుకున్నతర్వాతకూడా ఆహార కొరత ఉండేమాట నిజమే కాని, అది 1 కోటి టన్నుల మాత్రం కాదు బహుశా అందులో ఏ మూడోవంతో. నాలుగోవంతో ఉండవచ్చు ఆ మేరకు తక్షణ చర్యగా ఆహార ధాన్యాలను అమెరికా నుండి పెద్దం డబ్బు చెలించే ప్రాతిపదికపై దిగుమతి చేసుకోవచ్చు అందుకేమీ అభ్యంతరం ఉండదు

కాని, ప్రభుత్వం అడుతున్న నాటకం వేరు.

కొరతను అతిశయోక్తులతో వర్ణించటం ఈ నాటకానికి పూర్వరంగం అమెరికా ఎంతో ఉదారంగా మన సహాయానికి ముందుకు వస్తున్నటు వార్తలు వెలువరించటంరెండోరంగం

భారత ప్రభుత్వమే ఈ వెలిని అవలంబించిగా, ఈ అవకాశాన్ని అమెరికా తన స్వార్థప్రయోజనాలకు వినియోగించుకోవటంలో ఆశ్చర్యమేముంది?

అత్యవసర చర్యగా ఆహారధాన్యాలరవాణాకు అధ్యక్షుడు జాన్సన్ ఉత్తర్వులు చేస్తున్నాడని రేవులకు ధాన్యాన్ని తరలించటం పడవలలోకి ఎక్కించటం మొదలైనవన్నీ హుటాహుటిన జరిగిపోతున్నవని అనునిత్యమూ అమెరికాప్రచారంచేస్తున్నది భారతదేశంలో ఆహార కొరతను పరిష్కరించటానికి ఆస్ట్రేలియా, కెనడా, నెదర్లాండ్స్ తదితర దేశాలతో ఒక అంతర్జాతీయ సభను అమెరికా జరుపనున్నదట - భారత దేశాన్ని ఆదుకోవలసిందిగా ఇరాన కార్యదర్శి ఉథాంట్, పోప్‌పాల్ తదితరులు విజ్ఞప్తులు చేస్తున్నారు.

ఇదంతా భారతదేశంపట్ల అవ్యాజ ప్రేమతో చేస్తున్నట్టు అమెరికా నటిస్తున్నది. కాని అసలు విషయం అది కాదు ప్రతిదేశంనుండి సూటిగా భారతదేశం ధాన్యం దిగుమతి చేసుకోకుండా ఆ సహాయం అంతా అమెరికా ద్వారా జరిగేటట్లుచేయటానికి ప్రపంచ మహాసభ అనే పన్నాగాన్ని పన్నుతున్నది. ఆ పేరుతో భారతదేశంపై రాజకీయ షరతులు విధించటానికి అమెరికా యత్నిస్తున్నది. ఆర్థిక సహాయంలోఎలానే ఆహారదిగుమతుల విషయంలోకూడా భారతదేశం సరాసరి తనదా ఆస్ట్రేలియాలాంటి దేశాలతో వ్యవహరించకుండా అమెరికా అడ్డు తగులుతున్నది

ఈ కొత్త అమెరికా దాదిని సైతం, దేశీయసరుకులను పూర్తిగా సమీకరించటంద్వారా, దేశంలోని ప్రతి ధాన్యంగింజను సద్వినియోగం చేసుకోవటంద్వారా ఎదుర్కోవచ్చు. కాని అలా ఎదుర్కోవాలనే ఉద్దేశం కేంద్రానికి లేదు

అమెరికా దిగుమతులకై ఎదురు చూడటం ఒక్కటే కేంద్రం చేస్తున్న పని

మార్చి 15 వారంనుండి కేరళలో నియ్యం రేషన్‌ను అరకొరలకు పెంచుతామని కేంద్రం ప్రకటించింది. బహుశా అప్పటికి, అమెరికా దిగుమతులు చేతికి వస్తాయని, విల్వదారుల పరిస్థితి మెరుగౌతుందని ప్రభుత్వం ఊహిస్తున్నటుంది.

కాగా ఈపథకానికంతా ఒక పెద్ద హంసపాదున్నది

ఆహార దిగుమతులకు ప్రత్యన్నాయంగా, నియ్యకాలం యుద్ధంలో తమ వెలిని బలపరచవలసిందిగా అమెరికా భారత్‌ను వత్తిడి తెస్తున్నది అమెరికా ఉపాధ్యక్షుడు హంఫ్రే నేడే ఢిల్లీవస్తున్నారు. ఆహార సమస్య, నియత్రాం సమస్య - ఈ రెండే హంఫ్రే చర్చించనున్న అంశాలు

ఆహార దిగుమతుల పంపాదనకై అమెరికా విధించే విమానకర షరతులకు ప్రభుత్వం లొంగుతుందా? ఉత్తర నియత్రాంపై అమెరికా దురాక్రమణపట్ల ఇప్పటివలెనే మెతకతనం కొనసాగిస్తుందా అనేదే నేడు దేశాన్నెదుర్కొంటున్న సమస్య.

రాష్ట్రపతి ప్రసంగం చదివినవారికి, అసలీ సమస్య ఉన్నట్లే స్ఫురించదు సమస్యలను విస్మరించటానికికాక సమస్యలను ప్రజల దృష్టినుండి మరుగు పరచటానికి ప్రభుత్వ ప్రకటనలు ప్రసంగాలు ఉద్దేశించబడినవి.

ఆహారమండలాలను రద్దు చేయాలని జైపూర్ కాంగ్రెసులో కొన్ని వర్గాలు ప్రభుత్వంపై పెద్ద వత్తిడి తెచ్చాయి కేంద్రం అందుకు సుముఖత వ్యక్తపరచింది. కాగా ఆ తర్వాత ఢిల్లీలో కేంద్రమంత్రివర్గ సమావేశమై ప్రస్తుతానికి ఆహార మండలాలను రద్దు చేయరాదని నిర్ణయించింది

మంచిదే ఆమేరకు, మితవాద వర్గాల గగ్గోలును ప్రభుత్వం తట్టుకున్నది. కాని ఇది తాత్కాలికం. పాక్షికం మాత్రమే

ఆహారకొరత అతితీవ్రంగాఉన్నది అని కేంద్రం గగ్గోలు పెట్టటం కొనసాగిందనంతకాలం, ఆహార మండలాలను, కంట్రోళ్ళను రేషనింగ్‌ను అన్నిటినీ రద్దు చేయండి అని మితవాద వర్గాలు వత్తిడి చేస్తూనే ఉంటాయి నియత్రాంపై మమ్ములను బలవరచండి అని అమెరికా షరతులు విధిస్తూనే ఉంటుంది.

కొత్త పథకాలను స్వీకరించేకంటె ప్రారంభమైన పథకాలను పూర్తి చేయటం ముఖ్యంఅని ప్రధాని చెప్పిన మాటంనుండి ఈ ఏడు ప్రకాశకరమైన కుదించబడవచ్చుననే అభిప్రాయం కలుగుతుంది. ఇది ప్రమాదకరం ఆర్థిక సమస్యలను సాహసానికేకంగా పరిష్కరించటానికి కాక గుతవర్గాల వత్తిడికి మరింత లొంగిపోవడానికే ఈ ధోరణి తోడ్పడుతుంది.

అత్యవసర పరిస్థితిపై రాష్ట్రపతి ప్రసంగంలో ఎటి ప్రసావనలేక పోవటం అత్యవసర పరిస్థితికొనసాగింపటం ఏమాత్రం ప్రమేయమీయం కాదు పాలకవర్గపార్టీ స్వార్థానికి మాత్రమే ఉపయోగపడే చర్య అదినికాని పౌరహక్కులను పూర్తిగా పునరుద్ధరించి, అత్యవసర పరిస్థితి వెడద తొలగిపోతేనే దేశప్రజలందరూ భవిష్యత్తులో ఏ ప్రమాదం వచ్చినా ఎదుర్కొనగల మనస్థయిర్యం ప్రదర్శించగలుగుతారు. సంవత్సరానికి పైగా జైళ్ళలో మగ్గుతున్న సుమారువేయిమంది మార్క్సిస్టు కమ్యూనిస్టు డిటెన్యూల విడుదల ఎన్నయత్న ఇప్పటికీ ప్రభుత్వం ఎట్టి నిర్ణయం తీసుకోక పోవటం, రాజకీయంగానే కాక, మానవతా దృష్ట్యా కూడా గర్హనీయం.

ఆహార సమస్యపై దిగుమతులకు ఎదురుచూడటం, అత్యవసర పరిస్థితి కొనసాగింపు, ప్రజాకాలజ్ఞుల కుదింపు — ఇవేమాత్రన ప్రభుత్వం అవలంబించనున్న విధానాలని రాష్ట్రపతి ప్రసంగం ద్వారా స్పష్టమౌతున్నది

కాని స్పష్టిస్తున్న తమోత్పాత వాతావరణాన్ని పోగొట్టుకోవటానికి పోయే ప్రమాదం ఏర్పడుతున్నది ఈ ధోరణులకు వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటన తీవ్రమై తీసుకుంది

బిర్లాకిచ్చినభూమిపై ఆందోళనోద్యమం

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ జారీ చేసిన విచిత్రమైన సర్క్యులర్

ఢిల్లీ, ఫిబ్రవరి 15

మనిషి తలంటి 1000 ఎకరాల భూమిని బిర్లాలకు ప్రభుత్వం విరాళంగా కట్టబెట్టడాన్ని నిరసిస్తూ రాష్ట్రంలోని బాధితులు ఆందోళనోద్యమాన్ని తీవ్రతరం చేయడానికి సన్నాహాలు పూర్తి చేస్తున్నాయి.

మనాలా ప్రభుత్వ చర్యను నిరసిస్తూ నిన్న జాతీయవ్యాప్తంగా కమ్యూనిస్టు పత్రికలు ఈ సమస్యపై సంపాదకీయాలు రాశాయి.

ఈ ఆందోళనోద్యమంలో చేరవలసిందిగా ప్రకటించిన మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ తన సర్క్యులర్‌లో ఒక విచిత్రమైన సర్క్యులర్‌ను జారీచేసింది.

బిర్లాలకు 1000 ఎకరాల భూమిని ధారాదత్తం చేయడానికివ్యతిరేకంగా భారతకమ్యూనిస్టు పార్టీ 'దుష్ప్రచార' చర్యలకు పాల్పడే అవకాశం కలదని, అలాంటి చర్యలకు మార్క్సిస్టు కమ్యూనిస్టులాలు దూరంగా వుండాలని ఆ సర్క్యులర్‌లో హెచ్చరించారు. (ఐ.ఏ.ఏ.)

శ్రీ ఈపూరి సుబ్బారావు విడుదలపై స్పీకర్ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 14

భారతరక్షణ నిబంధనలకింద రాజమండ్రి జైలులో నిర్బంధించి వున్న శ్రీ ఈపూరి సుబ్బారావు (కూచిపూడి నియోజకవర్గం) జనవరి 30 వ తేదీన ప్రభుత్వ ఉత్తర్వు ననుసరించి విడుదల చేయబడినట్లు స్పీకర్ నేడు జాతీయసభలో ప్రకటించారు.

డీలెన్యూల కుటుంబాలకు ఎలవెన్సులు హెచ్చింపు

కలకత్తా, ఫిబ్రవరి 14

దేశరక్షణ చట్టంక్రింద నిర్బంధితులైన వారి కుటుంబాలకు, కుటుంబ ఎలవెన్సులను సవరించు బెంగాల్ ప్రభుత్వం పునర్నిర్మించి పరిగణనలోకి తీసుకుని అధికార ప్రతిపత్తిద్వారా తెలియజేస్తోంది.

దీనివిషయి కుటుంబ ఎలవెన్సుల ప్రకారం డీలెన్యూ కుటుంబంలో ప్రతిఒక్కరికి నెలకు రు 30 నుండి రు 41 కి పెరిగింది, దీనికి తోడు కుటుంబానికి కంటింజెన్సీ ఎలవెన్సు రు 25 నుండి రు 50 వరకూ పెరిగింది.

ప్రతిడీలెన్యూకు నెలకు చేలిఅన్నుల్లుక్రింద రు 7.50 ఎ సలు ఇవ్వబడుతుంది. ఇది ఇప్పుడు రు 20 ఆ వరకూ పెరిగింది.

భరణ పెరిగినదృష్ట్యా, ఈ ఎలవెన్సులు సెలవరం జరిగింపని ఖర్చుకాక ప్రతివిధి వెల్లడించారు.

పోలెండ్ ప్రతినిధి వర్గం పార్లమెంటు సందర్శన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14

భారతదేశంలో ప్రస్తుతం పర్యటిస్తున్న 10 మంది పత్రికాధిపతుల పోలెండ్ ప్రతినిధి వర్గం ఈ రోజు ఉదయం పరిశీలనలో రాష్ట్రపతి చేసినప్రసంగం సందర్భంగా హోరాహోరీగా జరిగిన పార్లమెంటు సమావేశాలను సందర్శించింది.

తదుపరి ఉదయసరళను సేవనేడుగా తిలకించారు.

మధ్యాహ్నం పార్లమెంటు భవనంలో యీ ప్రతినిధివర్గం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నది.

అతివాదైక్యతకై కృషి కొనసాగింపు

అతివాద ప్రతిపక్షాల ప్రతినిధుల సభ నిర్ణయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14

ప్రజలకు సంబంధించిన సమస్యల మీదా, రాజకీయ లోనూ తమలో తాము సమన్వయం అయ్యేటందుకు ప్రతిపక్ష అతివాద పార్టీ ప్రతినిధులు నేడు సమావేశం అయి తమ ప్రయత్నాలను కొనసాగించ నిశ్చయించారు. వారితో సం.సో. పార్టీ కలియలేదు

సం.సో. పార్టీ కేరళం కాంగ్రెసు వ్యతిరేక ప్రాతిపదికమీద మితవాదపార్టీలతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలతోనూ ఎన్నికల సర్దుబాటు చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది.

అయితే, అతివాద పార్టీల ఐక్యశక్తిలో సం.సో.పార్టీని వదలి పెట్టవలసిన అవసరం ఏర్పడింది. అభిప్రాయ భేదాలు కొనసాగుతే అని తెలిపినట్లు అభిప్రాయ పడ్డారు.

మరల మార్చిలో ఎప్పుడో పునర్నమావేశం కావాలని నిర్ణయించారు.

అతివాద ప్రతిపక్ష పార్టీలు జరిపిన సమావేశాలలో ఇది నాలుగవది మొదటి మూడిటిలో సం.సో పార్టీ కూడ పాల్గొంది

ఈసమావేశం జరపవలసి వచ్చి తీసుకొన్న సంయుక్త నిర్ణయాలు పార్టీ, జనసంఘ్, స్వతంత్రపార్టీ ముస్లింలీగ్ మొదలైన సంస్థలనుకూడా ఆహ్వానించింది. దానికో అతివాద ప్రతిపక్ష పార్టీలో విభేదాలు వచ్చాయి.

సైనికకోర్టులో ఇండోనీషియా కమ్యూనిస్టు నాయకుని విచారణ ప్రారంభం

జకార్తా, ఫిబ్రవరి 14

ఇండోనీషియా కమ్యూనిస్టు నాయకుడు కార్మికనాయకుడు ఎన్నోనో, తాసెర్వైయిన తరువాత కుట్రలో తాను పాల్గొన్నట్లు అంగీకరించినానని ఎనయాలు చదువుతూనే ప్రత్యేకసైనిక కోర్టుముందు నేడు చెప్పాడు.

ఆకోపయిలో జరిగిన తిరుగుబాటు కు ఎన్నోనో ముఖ్య నాయకుడని ఇప్పటి ప్రభుత్వ వర్గాల ఆరోపణ.

ప్రభుత్వం నియమించిన మహిళా లాయర్ (కమ్యూనిస్టు)ఎన్నోనో తరపున వాదించుకొంది.

సైనిక అధికారుల ప్రాదేశిక విధానాలకు తాను వ్రాసియిచ్చిన ఎనయాలను అప్పటికీ ఉపసంహరించుకోబట్టానని ఎన్నోనో అన్నాడు తాను ఒప్పుకొన్నానని చెప్పడం అబద్ధమని అయన అనగానే, కోర్టు అధ్యక్షుడు లెఫ్టినెంట్ కర్నల్ అలీ జోక్యం కలుగచేసుకొని "నీవు చెప్పేది సత్యం. నీవు అబద్ధాలకోరువి" అని కోపంతో ముగించారు.

ఎన్నోనో ఇలా సమాధానం చెప్పాడు: "నేను అబద్ధాలకోరునుగాను. ఆ వ్రాత ప్రకటనలను ఉపసంహరించుకొంటున్నాను నాకిచ్చినవిధి దృష్ట్యానేను చూచుకొంటాను. ప్రాదేశిక సంబంధాల సమయం కమ్యూనిస్టు వ్యతిరేకోన్మాదంతోనూడి ఉంది. కమ్యూనిస్టు పార్టీ వైస్రనిదికోతో తిరుగుబాటుకుముందు జరిపిన సమావేశాలలో అయిన తాను చెప్పిందల్లా 'సైనిక నాయకుల సమితి' ఒకటి సుకర్నో పై ఎదురుదాడులకు ఎదానికి కుట్ర పన్నుతున్నదనే అనుమానం హెచ్చరిక చేసిందని, సుకర్నో నిర్ణయాలోపం ఎక్కువ చూపవలసిందని మాత్రమే."

ఎన్నోనో ఆగస్టు 6 వతేదీన, ఎన్నోనో అంగీకరించిన ఎనయాలంటూ పెన్న ఏమి జరచేసిన ప్రకటనలో, ఎన్నోనో 2000 మంది కమ్యూనిస్టు యువకుల సాయంతో జకార్తా ప్రాంతాన్ని కైవసం చేసుకోవలసిందిగా అదే రోజు ఆదేశించి వుంది.

పనాని ఇందిరతో ప్రముఖుల భేటీ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14

పరిపాలనా సంస్కరణల కమిషన్ అధ్యక్షుడుగా నియమించబడిన శ్రీ మొరార్జీ దేశాయి నిన్న ప్రధాని ఇందిరాగాంధిని కలుసుకొని కమిషను కార్యకలాపాలను గురించి చర్చించారు.

తాను మార్చి 1వ తారీఖు ఈ విషయమై జరిపిన చర్చలను ఏకరించి, కమిషను చేపట్టవలసిన పని స్వరూపం తెలిపి, అది ఏవో ఒక మంత్రిత్వ శాఖ అధీనంలోగాక మంత్రివర్గ సెక్రటరీకి నివేదించవలసినదని చెప్పుకొచ్చారు అనంతరమని చెప్పారు.

శ్రీమతి గాంధీ అవన్నీ ఓపికగా విని కమిషనుకు సంబంధించినంతవరకు ప్రభుత్వం ఏ దృక్పథాన్ని తీసుకో గలదుచో త్వరలోనే ప్రకటించగలరని తెలియచేశారు.

బొంబాయిలో ఎ.ఐ.సి.సి. మీటింగు

బొంబాయి ఫిబ్రవరి 14

అఖిలభారత కాంగ్రెసు కమిటీ అంతిమ సమావేశం ఏప్రిల్ 2 వ వారంలోనో, మే నెలలోనో బొంబాయిలో జరుగుతుందని బొంబాయి నగర్ కాంగ్రెస్ కమిటీ నేడు ప్రకటించింది.

ఇద్దరు కొత్త ఉపమంత్రులు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14

శ్రీమతి ఇందిరాగాంధీ సింగ్, సయ్యద్ అహ్మద్ మెహిందుల్ కేంద్రంలో ఉపమంత్రులుగా నియమిస్తూ నేడు రాష్ట్రపతి భవనం నుండి ప్రకటన వెలువడింది.

శ్రీమతి ఇందిరాగాంధీ రాజ్యసభ సభ్యురాలు, బీహార్‌లో పేరు ఎత్తికున్నగల సమాజసేవిక, ఈమెను రవాణా, ఎమర్జెన్సీ సర్వీసుల ఉపమంత్రిగా నియమించారు.

శ్రీ మొహిందుల్ కేంద్ర సభ్యులు, ఉత్తర ప్రదేశ్ మంత్రి చందరిలో పార్లమెంటరీ కార్యదర్శిగానున్నారు. ప్రస్తుతం ఆయనను గమలు, బొహాలు శాఖ ఉపమంత్రిగా నియమించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అడుగుజాడ పార్లమెంటరీ కార్యదర్శులను నియమిస్తున్నట్లు తెలుస్తోంది.

రాజ్యసభకు ఇందిరాగాంధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

రాజ్యసభ అధ్యక్షుడు జాకీర్ హుసేన్ శ్రీమతి ఇందిరాగాంధీని ప్రధానిగా రాజ్యసభలో పరిచయం చేసినపుడు సభ్యుడు హర్షధ్వానాలు చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి కొత్త మంత్రివర్గంలో పి ఆర్కేమెహతా, జగ్జీవన్‌రామ్, సయ్యద్ అహమ్మద్, ఏ. యం. హాంగ్ దా గార్ల సు, దివ్యాటీమంత్రులను విడిచిపెడ్డ పరిచయం చేశారు, సభ్యుడు హర్షధ్వానాలు చేశారు.

జెనీవాలో కచ్‌రాణ్ వివాదంపై విచారణ ప్రారంభం

జెనీవా, ఫిబ్రవరి 14

కచ్‌రాణ్ సమస్యపై ముగుసిపోతూ కూడిన మధ్యవర్తిత్వకోర్టు రేపు ప్రథమ సమావేశం జరుపుతుంది. 18వ శతాబ్దానికి చెందిన జెనీవా టౌన్‌హాల్‌లోని "అలబామా" గదిలో ఈ సమావేశం జరుగుతుంది

ఒక యుద్ధనౌకను దొంగిలించినందుకు 100 ఏండ్ల క్రితం అమెరికా నష్టపరిహారం పొందినది ఈ గదిలోనే.

అమెరికా అంతర్యుద్ధ కాలంలో 'అలబామా' 88 నౌకలను పట్టుకొని, ఉత్తర పెనరర్ రాష్ట్రాల వాణిజ్యానికి నష్టం కలిగించింది. ఈ కేసు విచారణలో ఆ గదికి 'అలబామా' అని పేరు వచ్చింది. 1871 లో అమెరికాలో కూడిన కోర్టు విచారించి, అప్పటి నష్టానికి బ్రిటన్ కారణమని తీర్పు ఇచ్చింది. 7.35 కోట్ల రూపాయలు చెలించగల బంగారాన్ని నష్టపరిహారంగా అమెరికా పుచ్చుకొంది.

కచ్‌రాణ్‌పై మధ్యవర్తిత్వ కోర్టు మొదటి సమావేశాన్ని మాత్రమే అలబామా గదిలో జరుపుతుంది.

ఈ కోర్టు అధ్యక్షుడు స్వీడనకు చెందిన జడ్ గన్నర్ లాగెర్ గ్రెన్. ఈయన్ని ఆరాంట్ నియమించారు. భారతదేశం తరపున యుగోస్లావియాకు చెందిన అలెగ్జాండర్, పాకిస్తాన్ తరపున ఇరాన్‌కు చెందిన నవజిల్లా ఎంతెజామ్ ఉంటారు.

రహస్యంగా విచారణ జరుగుతుంది. ఆరు నెలల నుండి సంవత్సరం వరకూ ఈ విచారణ జరవచ్చు.

భారత పాకిస్తాన్‌లు తమ తమ అటర్నీ జనరల్‌ను నియమించాయి.

భారతదేశం తరపున శ్రీ యన్. సి. చతర్జీ (పార్లమెంటు సభ్యుడు సుప్రీంకోర్టు అధ్యక్షుడు) యన్. యస్. లోకరేలు కూడా వాదించుతారు.

పాకిస్తాన్ న్యాయవాదులలో సుంజార్ కాదిర్ (మాజీ విదేశాంగ మంత్రి) ఉన్నారు.

కచ్‌రాణ్ 8400 చదరపు మైళ్ళ విస్తీర్ణమే.

కచ్‌రాణ్ విషయంలో లౌకిక తగాదా ఏదీ లేదని, సరిహద్దు నిర్ణయించబడకపోయినదాగా తెలియనేనేనని, సంప్రదాయంగా గుర్తించబడినదని, రాణ్ ఉత్తర హద్దు కరాచి వెళుతుందని భారత దేశ వాదన.

రాణ్ సంవత్సరంలో సగంకాలం మునిగి వుంటుందనీ పరిహారుల్లేక అంతర్జాతీయ ఆచార ప్రకారం ఉండాలనీ, ఏటి మధ్య భాగంతరకు వుండాలనీ దానాను 24 వ అక్షాంశ రేఖవరకూ తమ సరిహద్దు ఉంటుందని పాకిస్తాన్ వాదన.

రెవెన్యూ బోర్డు రద్దుకై డిమాండ్

వెంటనే సాధ్యంకాదని మంత్రి జవాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

రెవెన్యూబోర్డును వెంటనే రద్దుచేయాలని నేడు శాసనసభలో వక్తలు డిమాండు చేశారు.

రెవెన్యూబోర్డును రద్దుచేయాలని ప్రభుత్వ సంస్కరణల కమిటీచేసిన సిఫారసులు వెంటనే అమలుజరపటం సాధ్యంకాదని రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి తెలిపారు

ప్రభుత్వ సంస్కరణలకమిటీ వివేచికపై సభలో చర్చకు అవకాశం ఇవ్వాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం కోరగా, అలాంటి చర్చకు ప్రభుత్వం అభ్యంతరంలేదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

అవకాశమిస్తే చర్చకు అవకాశమిస్తే సమయం ఆలోచిస్తామని స్పీకరు ప్రకటించారు.

'ఆంధ్రప్రదేశ్' నిర్వహణపై తీవ్ర విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటిస్తున్న 'ఆంధ్రప్రదేశ్ సర్వీస్ నిర్వహణపై నేడు శాసనసభ శ్రద్ధాత్తర సమయంలో తీవ్ర విమర్శ వ్యక్తమైంది.

ప్రధాని కాత్రి మరణించిన నందర్భంలో ఈ పత్రిక పేరులో మార్పుగురు అమెరికన్ విద్యార్థినుల పోటాపోటి రంగు రంగుల అలంకరణ ముద్రణదరం ఏమిటని శ్రీ కాలిలాల అడిగిన ప్రశ్నకు మంత్రి గురువారి సమాధానమిస్తూ అది పొరపాటు, అయితే అన్నదత్యంగానేవేస చేస్తున్నది, ప్రకాశరంగుకంగా నడుస్తున్నది. అని సమాధానమిచ్చారు.

దానిపై ముఖ్యమంత్రి జోక్యం కల్పించుకొని, అది కుంతవ్యం కాని పొరపాటు ఇక ముందు అలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తాం' అని చెప్పారు.

రాష్ట్రపతి సాధ్యాయ మహాసభ

మే నెలలో గుంటూరులో జరపాలని నిర్ణయం

గుంటూరు ఫిబ్రవరి 14

గుంటూరు నగర టీచర్స్‌గిల్డు కార్యవర్గ సమావేశం నేటి సాయంత్రం ఇక్కడ జరిగింది.

రాష్ట్ర టీచర్స్ యూనియన్ మహాసభలు మేనెలలో గుంటూరులో జరుపుటకు ఈ సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశానికి జాతీయసభ్యుడు శ్రీ ఏ. శ్రీరామమూర్తి రాష్ట్ర ఉపాధ్యాయ మహాసభ నిర్వహణను గురించి వివరించారు.

పాక్-భారత మంత్రుల సమావేశం

నిర్దిష్ట కార్యక్రమం వుండక పోవచ్చునట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

కాన్ఫెరెంటు ప్రకటనను అనుసరించి ఈ దుకై జరుగనున్న భారత - పాకిస్తాన్ మంత్రుల సమావేశానికి ఒక కార్యక్రమ మంటూ వుండదు తెలుస్తోంది.

ప్రస్తుత సూచనలను పట్టి ఆ సమావేశ పూర్వ మొదటిరోజులో రాజధానిలో జరుగుతుంది

ఆ సమావేశం గురించి రేపు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ పార్లమెంటులో ప్రకటన చేయగలరు.

ఆ సమావేశానికి అసు అంగం కార్యక్రమాన్ని పాకిస్తాన్ సూచించింది. దానిలో కాశ్మీర్ ఒకటి.

కాశ్మీర్ సమస్య దర్పణ పూనుకోవడం కన్న రెండు దేశాల మధ్య సంబంధాలు అభివేగంగా సామాన్యత పరిస్థితికి తిప్పేటటువంటి ఆ సమావేశాన్ని ఉపయోగ పడుచుకోవడం మేలని గతవారం అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కలుసుకొని, భారత హైకమీషనరు శ్రీ కేవల్ సింగ్ చెప్పారు.

అయూబ్‌ఖాన్‌తో తను తర్కించిన విషయం వివరించటంలో శ్రీ కేవల్ సింగ్ నేడు విదేశాంగ కార్యాలయానికి వచ్చారు.

సరిశ్రమల మూత, పరివారల రిట్రెంచ్‌మెంట్‌లపై కార్మిక స్థాయీ సంఘం విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

స్టాండింగ్ లేబర్ కమిటీ సమావేశం నేడు ముగిసింది. ఇటీవలి నెలలో పరిశ్రమలు మూసివేయడం అధిక సంఖ్యలో పనినుండి తొలగించడం చేయడం పరిశ్రమలు పరిస్థితులు ఈ సమావేశం ఆందోళనను ప్రకటించింది.

పరిశ్రమలు మూసివేత, అధిక సంఖ్యలో పని వారిని తొలగించినా కార్మికులూ ప్రభుత్వాలకి మూడు నెలల ముందే నోటీసు ఇవ్వాలని కమిటీ తీర్మానం ప్రకటించింది.

చందా కమిటీనుండి ఇరువురు సభ్యుల రాజీనామా

కారణాలు తెలుపవలసిందిగా రాజ్యసభలో డిమాండు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

అఖిలభారతీయ రేడియో వ్యవహారాలు పరిశీలించి వివేచక సమర్పించుటకు నియమించిన చందా కమిటీనుండి శ్రీ ఎం. తంగమరావు, శ్రీ జోకిమ్ అల్వా రాజీనామాలు చేయుటకు గల కారణాలు తెలుపవలసిందిగా శ్రీ మూసేవీర్ గుప్తా, శ్రీ ఏ. డి. ఎం. శాస్త్రి, శ్రీ ఏ. బి. వాజ్‌పాయ్ నేడు రాజ్యసభలో డిమాండ్ చేశారు.

దానిపై సూచన వచ్చారు. ప్రసార శాఖ మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ మాట్లాడుతూ చందా కమిటీనుండి ఆ ఇరువురు సభ్యులు రాజీనామా చేశారో. ఆ విషయం తనకు తెలియదని చెప్పారు. అయన తమ రాజీనామా చేశారని చెప్పారు. అయన తమ రాజీనామా చేయవలసిందిగా కోరారు. ప్రసార శాఖ మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ మాట్లాడుతూ చందా కమిటీనుండి ఆ ఇరువురు సభ్యులు ఎందుకు రాజీనామా చేశారో. ఆ విషయం తనకు తెలియదని చెప్పారు. అయన తమ రాజీనామా చేశారని చెప్పారు.

చందా కమిటీ ఆల్ ఇండియా రేడియో వ్యవహారాలపై తన తుది నివేదికను మార్చి నెలాఖరు నాటికి సమర్పించగలదని శాసనసభ్యులు సమాధానం. ప్రసార శాఖ ఉపమంత్రి శ్రీమతి నందిని, శ్రీ ఎం. ఏ. శాస్త్రాలు సమాధానంగా నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ నెల 25 లోపల నిర్బంధితుల మార్పిడి పూర్తి

రాజ్యసభలో స్వరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

భారత-పాకిస్తాన్ ఉభయదేశాల నిర్బంధితులయ్యిన ఖైదీల మార్పిడి యీ నెల 25 వ తేదీకల్లా ముగుస్తుందని. యీ తేదీ లోపల ఉభయదేశాల ఇరువురు ఉపసంహరణ పూర్తి పూర్తవుతుందని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో అన్నారు

పాకిస్తాన్‌లోవున్న 8836 మంది నిర్బంధితులలో యిప్పటికి 8815 మంది భారత దేశం చేరారని శ

ఆహారపరిస్థితిపై ప్రతిపక్షనాయకులతో శ్రీమతి గాంధీ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

ఆహార క్లిష్టపరిస్థితిగురించి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేడక్కడ పార్లమెంటు ఉభయసభలలోని ప్రతిపక్ష నాయకులతో 90 నిముషాలపాటు చర్చలు జరిపారు.

తాష్కెంట్ ప్రకటనపై ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపే నిమిత్తం రేపు పాయంత్రం కూడా శ్రీమతి ఇందిరా గాంధీ మరో సమావేశం జరుపుతారు.

ప్రభుత్వమూ ప్రతిపక్ష నాయకులూ దేశ ప్రధాన సమస్యలను గురించి చర్చించడానికి సమావేశం జరిపే సంప్రదాయాన్ని తీసుకొచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి ప్రారంభించినందుకు అటు ఎడమ నిస్తూ దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలకు జాతీయ ఏకాభిప్రాయాన్ని కనుగొనడానికి ఇలాంటి సమావేశాలు తరుచుగా జరగడం ప్రధానమని అన్నారు.

నేటి సమస్యలు అత్యధిక భాగం జాతీయ స్వరూపం కలిగి వున్నాయనీ, వీటిని శేషం ఏదో ఒక పార్టీకి చెందిన సమస్యలుగా పరిగణించరాదనీ అన్నారు.

ఆహార సమస్య అత్యంత ప్రధానమైనదిగా అభివర్ణిస్తూ పరిస్థితిని గురించి సమీక్షించవలసినదిగా ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కోరారు.

గత సంవత్సరం ఉత్పత్తితో పోల్చి నప్పుడు ఈ సంవత్సరం జరీఫ్‌పంట లోటు దాదాపు ఒకకోటి టన్నులు ఉండవచ్చునని అందనా వేసినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు తెలుస్తున్నది.

రాబీపంట గురించిన అంచనాలు ఇంకా తయారౌతున్నాయి

గత వారం పుష్కలంగా వర్షాలు కురిశాయనీ, అత్యవసర ఉత్పత్తి కార్యక్రమం క్రింద 30 నుండి 40 లక్షల ఎకరాలలో అదనపు పంట పండించడానికి తలపెట్టినట్లు ఆయన చెప్పారు.

తక్కిగు మాసాల్లో ప్రభుత్వం పార్యమైన పంట మేరకు ఆహార ధాన్యాలు దిగుమతులు చేసుకొనడానికి ప్రయత్నిస్తున్నదని చెప్పారు.

కొంతమంది పేదవారికి తీవ్రపౌష్టికలోపం కలిగించడానికి కరువు పనులు ప్రారంభించడం జరుగుతున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కరువుపనులలో పనిచేసేవారికి తగుమాత్రపు వేతనంలో 90 శాతం వేతనం ఇవ్వబడుతున్నదని ఆయన అన్నారు.

మహారాష్ట్రలో కరువు పనులలో 8 లక్షల మంది పనిచేస్తున్నారని ఆయన అన్నారు.

మైసూర్‌లో, రాజస్థాన్‌లో యీ కరువు పనులు ప్రారంభించారని ఆయన అన్నారు.

నెలకు 10 కేజీల ఆహార ధాన్యాలను కొనడానికి వీలుగా కార్మికులకు కాయలను ఇవ్వడంగూడా జరిగిందని ఆయన అన్నారు.

కొరత ప్రాంతాలలో ఏ నిర్దిష్ట అవసరానికి ప్రత్యేక సదుపాయాలకై కార్యక్రమాలను చేపట్టాలనేదానికూడా నిర్ణయించబడిందని ఆయన అన్నారు. పాలు, పిల్లలకు నిర్మాణ పరమైన చేయబడతాయని ఆయన అన్నారు.

ఆహార విషయంలో పరిశోధన చేయవలసిందిగా అంతర్జాతీయ సంస్థలను, వివిధ దేశాలకు చెందిన నిపుణులను ఆహ్వానించడం జరిగి వున్నాయనీ, వీటిని శేషం ఏదో ఒక పార్టీకి చెందిన సమస్యలుగా పరిగణించరాదనీ అన్నారు.

ఆహార సమస్య అత్యంత ప్రధానమైనదిగా అభివర్ణిస్తూ పరిస్థితిని గురించి సమీక్షించవలసినదిగా ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కోరాను.

గత సంవత్సరం ఉత్పత్తితో పోల్చి నప్పుడు ఈ సంవత్సరం జరీఫ్‌పంట లోటు దాదాపు ఒకకోటి టన్నులు ఉండవచ్చునని అందనా వేసినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు తెలుస్తున్నది.

రాబీపంట గురించిన అంచనాలు ఇంకా తయారౌతున్నాయి

గత వారం పుష్కలంగా వర్షాలు కురిశాయనీ, అత్యవసర ఉత్పత్తి కార్యక్రమం క్రింద 30 నుండి 40 లక్షల ఎకరాలలో అదనపు పంట పండించడానికి తలపెట్టినట్లు ఆయన చెప్పారు.

తక్కిగు మాసాల్లో ప్రభుత్వం పార్యమైన పంట మేరకు ఆహార దిగుమతులు చేసుకొనడానికి ప్రయత్నిస్తున్నదని చెప్పారు.

కొంతమంది పేదవారికి తీవ్రపౌష్టికలోపం కలిగించడానికి కరువు పనులు ప్రారంభించడం జరుగుతున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కరువుపనులలో పనిచేసేవారికి తగుమాత్రపు వేతనంలో 90 శాతం వేతనం ఇవ్వబడుతున్నదని ఆయన అన్నారు.

మహారాష్ట్రలో కరువు పనులలో 8 లక్షల మంది పనిచేస్తున్నారని ఆయన అన్నారు.

మైసూర్‌లో, రాజస్థాన్‌లో యీ కరువు పనులు ప్రారంభించారని ఆయన అన్నారు.

నెలకు 10 కేజీల ఆహార ధాన్యాలను కొనడానికి వీలుగా కార్మికులకు కాయలను ఇవ్వడంగూడా జరిగిందని ఆయన అన్నారు.

కొరత ప్రాంతాలలో ఏ నిర్దిష్ట అవసరానికి ప్రత్యేక సదుపాయాలకై కార్యక్రమాలను చేపట్టాలనేదానికూడా నిర్ణయించబడిందని ఆయన అన్నారు. పాలు, పిల్లలకు నిర్మాణ పరమైన చేయబడతాయని ఆయన అన్నారు.

ఆహార విషయంలో పరిశోధన చేయవలసిందిగా అంతర్జాతీయ సంస్థలను, వివిధ దేశాలకు చెందిన నిపుణులను ఆహ్వానించడం జరిగి వున్నాయనీ, వీటిని శేషం ఏదో ఒక పార్టీకి చెందిన సమస్యలుగా పరిగణించరాదనీ అన్నారు.

నెల్లూరు హోటల్ కార్మికుల సమ్మె

నెల్లూరు, ఫిబ్రవరి 14

స్థానిక గణేష్ భవన్ హోటల్ కార్మిక వివాదం సందర్భంగా నిన్న ఆరిస్టులను అరెస్టు కార్యక్రమాలను నేడు పోలీసులు ఉధృతం చేశారు.

ఈ యజమానికి చెందిన భారత్ భవన్ హోటల్ ముందుకూడా యీ రోజు ఆందోళన ప్రదర్శించింది.

జిల్లాకలెక్టర్ ఆదేశాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్. డి. ఓ. ఏ. ఏ. యీ రోజు గూడా ఉభయ పక్షాల మధ్య సామరస్యసాధనకోసం తన కృషిని కొనసాగించారు. అయితే హోటల్ యజమాని వైఖరిలో ఎలాంటి మార్పు కన్పించడంలేదు

పాక్ నిర్బంధితులు అప్పగింత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

ఇక్కడకు పశ్చిమాన్న దూరంలో పున్న హుస్సేనివాలా వద్దకు పాకిస్తాన్ అధికారులు 619 పాకిస్తానీ నిర్బంధితులను అప్పగించడం జరిగింది.

ఇంతవరకు 1,565 మంది పాకిస్తానీ నిర్బంధితులను పాకిస్తానుకు అప్పగించారు.

వియత్నాంగ్ దాడులఉధృతి

సైగాన్, ఫిబ్రవరి 14

సైగాన్‌కు ఈశాన్యంగా 30 మైళ్ళ దూరంలో గెరిల్లాలు పాతిన ఒక పెద్ద ప్రేలుడు మందు సంతర్పేలి దాదాపుగా అమెరికా-సైగాన్ సైనికులను మరణించారు. ఎంతమంది చనిపోయారో తెలియదు. చనిపోయినవారిలో ఒక సివీ బాయా చిత్రకారుడు వున్నాడు. ఇతడు సీగపూర్‌కు చెందినవ్యక్తి. ఒక అమెరికన్ పాత్రికేయుడు తీవ్రంగా గాయపడాడు.

గెరిల్లా మెరుపు దాడులు

సైగాన్‌కు దక్షిణంగా సుదూర ప్రాంతాలలో గెరిల్లాలు మెరుపుదాడులు చేస్తున్నారు. సైగాన్ సమీపంలోని ఒక చిన్న గస్తీ శిబిరాన్నికూడా పూర్తిగా తుడిచిపెట్టారు

భారత్, సిక్కిమ్‌లలో 40 పోర్లు చైనా చొరబాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

1965 నవంబరునుండి 1966 జనవరి రోజుల భారతదేశంలోకి, సిక్కింలోకి చైనా 40 పోర్లు చొచ్చుకు వచ్చినవని రాజ్యసభలో కేంద్ర మంత్రి దాదాపు నేడన్నారు. వీటిలో 11 పోర్లు, సిక్కింలో ఎనిమిది పోర్లు లడాక్‌లో ఇరవై పోర్లు. ఉత్తర ప్రదేశ్‌లో ఒకసారి ఈ చొరబాటు జరిగాయని అన్నారు. ఈ సందర్భంలో 10 మంది భారతీయులు మరణించారనీ, చైనా వారు 82మందిమరణించారు పుంటారని దాదాపు అన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమంలో తంపులు పెట్టి జూస్తున్న సామ్రాజ్యవాదులు

సోవియట్ - చైనా మైత్రి ఒప్పంద వార్షికోత్సవ సందర్భంగా 'ప్రావ్దా' హెచ్చరిక

మాస్కో, ఫిబ్రవరి 14

"ప్రపంచ అభివృద్ధి విరోధక శక్తులూ, అమెరికాలోని కక్షాగారు వరాలూ చైనా-సోవియట్ ఏకతా లను పురస్కరించుకొని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో తంపులు పెట్టగలమని ఆశిస్తున్నవి. తద్వారా తమ దుష్టచర్యలకు అడ్డంకి లేకుండా చేసుకోగలమని ఆశపడుతున్నవి" అని హెచ్చరిస్తూ, సోవియట్-చైనా మైత్రి, సహకార ఒప్పందం 16 వ వార్షికోత్సవం సందర్భంగా, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ వారిక ప్రావ్దా నేడొక ప్రత్యేకవ్యాసం ప్రచురించింది

పూర్వం చైనా కొమింటాంగ్ నాయకత్వం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పై చేస్తూ వచ్చిన కుచివర్యనలు యీ వ్యాసం నిండుగా ప్రస్తావించింది. ఈ సమావేశం ప్రస్తుత చైనా కమ్యూనిస్టు నాయకత్వపు వాదనలన్నీ వక్రీకరిస్తుందనీ, ఈ ప్రచురణ ఉద్దేశం అదేనని యిక్కడి పరిశీలకులు చెబుతున్నారు.

ఆ వ్యాసంలోని కొన్నిభాగాలు ఇలా వున్నవి.

"ఎన్లనాదర్శాల పరిపుష్టతకు తామే యే కైక సంరక్షకులు మన్నట్లు దాగ్‌కెషే అను దరులు కేకలు పెట్టారు. సోవియట్ యూనియన్ ఆ ఆదర్శ శిఖరాల నుండి పతనమై పోయిందనీ, ఎర్ర సామ్రాజ్యవాదం అవిర్భవించిందనీ వారు ఆరోపణలు చేశారు. చైనా సోవియట్ మైత్రిని తప్పుడు చేసేటందుకు, చైనా ప్రజల్లో ఆధిపత్య అహంకారాన్ని రేకెత్తించేటందుకూ సామ్రాజ్యవాదులు చేపట్టిన విధానమిది.

"నవచైనా ప్రకారిస్టుల్ అవతరణలో ఉభయ దేశాలమధ్య స్నేహ సాంస్కృతి పెంపొందించేటందుకు యిరోధిక అవకాశాలు యేర్పడ్డవి.

"గత 16 సంవత్సరాల అనుభవం. యీ ఒప్పందానికి మనరెండుదేశాలు గట్టిగా కట్టుబడి వున్నట్లు నిర్ధారణ గావించింది. ఈ పరస్పర సహకారం తమ ఆర్థిక అవసరాల పరిష్కారానికి ప్రయోజనకరమని కోడ్పడిందని చైనానాయకులు చెప్పివున్నారు. చైనా స్వీయ రక్షణకూ, దాని అంతర్జాతీయ స్థానాన్ని పటిష్ట పరచేటందుకు అది గొప్ప విధిమోగపడిందని వారు అంగీకరించారు.

తమ రెండుదేశాలమధ్య యిటీవలికాలంలో ఉత్పన్నమైన జేవాన్నిపాయాలు దురదృష్ట కరమని ఆ వ్యాసం పేర్కొన్నది.

"చైనా సోవియట్ సంబంధాలలో దురదృష్టకరమైన యీ లోపాలు ప్రవేశించినందుకు సోవియట్ యూనియన్ బాధ్యత యేమీలేదు. వీటిని అధిగమించేటందుకు పార్టీ కేంద్రకమిటీ ఒక కవందన లేఖనుండా కృషిచేసింది, ఆ కృషిని కొనసాగిస్తూనే వుంది" అని ఆ వ్యాసం తెలియజేసింది.

కేరళలో 270 మంది వాలంటీర్ల అరెస్టు

తిరువనంతపురం, ఫిబ్రవరి 14

ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా విడి ప్రదేశాలలో ప్రభుత్వ కార్యాలయాలముందు ఆందోళన సందర్భంగా పికెటింగ్ జరిపిన 270 మంది సమర సమితి వాలంటీర్లను పోలీసులు అరెస్టుచేశారు. ఈరోజు రాజధానిలో ప్రభుత్వ సచివాలయం ముందు జరిగిన పెద్ద కాయింపులో పాల్గొన్నది. యం కె వాలంటీర్లు ఏడుగురు కూడా అరెస్టయినారు.

డి.యం.కె వారు 12బొన్నులని స్కూలేషన్ యివ్వాలని కోరడంతో పాటు ఉత్తరాదివారి పత్తనం తొలగాలని కూడా నినాదాలిచ్చారు.

ఫిబ్రవరి 25లోగా తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నుండి పరిష్కారం లభించకపోతే, ఆరోజున రాష్ట్ర మంతటా విద్యార్థులు స్కూళ్ళను బహిష్కరించ గలరని విన్న యిక్కడ సమావేశమైన కేరళ విద్యార్థి ఫెడరేషన్ కన్వీనర్ తీర్మానించింది.

జనరల్ సమ్మె

ఫిబ్రవరి 25న రాష్ట్రమంతటా పార్శ్వ త్రిక సమ్మె జరగాలని అఖిలపక్షాల సంయుక్త కార్యాచరణ సమితి తీర్మానించింది.

ఆహార ఆందోళన సందర్భంలో అరెస్టయిన విద్యార్థుల దర్శి విడుదలచేయాలనీ, 12 బొన్నుల బియ్యం రేషన్ యివ్వాలనీ విద్యార్థి ఫెడరేషన్ డిమాండు చేస్తున్నది.

క్విలాన్ జిలా కలెక్టర్ కార్యాలయంముందు పికెటింగ్ చేసిన 14 మంది సమరసమితి వాలంటీర్లను యీరోజు పోలీసులు అరెస్టుచేశారు

కొట్టాయంలోగూడా విడివడ్డుగా సమర సమితి వాలంటీర్లు పికెటింగ్ చేశారు.

కంజాపల్లి తాలూకా కేంద్రంలో కొమ్మిదిమందివిరాహారవ్రతం పారంభించిందని.

జనరల్ ఎన్నికల సమీపిస్తున్న దృష్ట్యా దేశరక్షణ చట్టం క్రింద నిర్బంధంలో వున్న దిడెమ్యూలందర్నీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండుచేసి మా స్కిస్టు కమ్యూనిస్టుపార్టీ కమిటీ వేడుక తీర్మానం ఆమోదించింది.

ఆర్థిక సమస్యలపై కాంగ్రెసులో సంఘర్షణలు

కేంద్ర ఆహార మంత్రికి చిక్కులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

దేశంలో ఆహార పరిస్థితి అత్యంత క్లిష్టం కావడంతో, కాంగ్రెసులో ఆర్థిక విధానంపై సంఘర్షణలు తీవ్రతర మవుతున్నవనడానికి కానవస్తున్నవని ఐ. ఎ. ఎ. విలేకరి తెలియజేస్తున్నారు.

జైపూర్ మహాసభల సందర్భంలో జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ప్లానింగ్ మంత్రి అశోక్ మెహతా సమర్పించిన పత్రంపై జరిగిన చర్చ, ఆ పత్రంలో చూపించిన ఆర్థికసంస్థల నిర్మాణంలో 'మార్పులను శ్రీ ఎస్. కె పాటిల్ తీవ్రంగా విరసించారు. కాగా శ్రీ కృష్ణమేనన్ అమాయిద్యుడు కొత్త సమాజ నిర్మాణానికి పేమాత్రం పరిపోవని విమర్శించారు.

దీనిపై అశోకమెహతా పత్రాన్ని తిరస్కరిస్తే, శ్రీ నందా హఠాత్తుగా తయారుచేసిన ఒక ఆర్థిక తీర్మానాన్ని కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించింది.

ఇది ఇలా వుండగా, కేంద్ర ఆహారమంత్రి రానున్న కొలని దాన్యంలో నేలక చిమ్మడానికి రోసుకాలతన్నదని తెలుస్తున్నది. అమెరికా ఎరువుల కంపెనీలకు అనుకూలమైన విధానాన్ని సోషలిస్టులకు పార్లమెంటు సభ్యులలో అనేకమంది మంచివనుకున్నారు.

ఆహార మంత్రిత్వశాఖను శ్రీసుబ్రహ్మణ్యం చేతినుంచీ తప్పించే అవకాశం కూడా లేకపోలేదని ఢిల్లీవర్గాలలో కొందరనుకుంటున్నారు.

ప్రధాని అమెరికా యాత్రపై రాజ్యసభలో ప్రశ్నల పరంపర

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అమెరికా పర్యటనను ఇంకా తేదీలు నిర్ణయం కాలేదని విదేశాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభ ప్రశ్నోత్తర సమయంలో చెప్పారు.

అమెరికా అధ్యక్ష పదవీకాలం, ప్రధాన మంత్రి అమెరికా పర్యటనకు ముందే పెట్టడం జరుగుతున్నదా అని శ్రీ అటల్ బిహారీ, వాజ్‌పాయ్ అడిగిన ప్రశ్నకు శ్రీమతి ఇందిరాగాంధీ సమాధానమిస్తూ ఆ రెండింటికీ సంబంధం ముడిపడి వుండబోదన్నారు.

తాను అమెరికా అధ్యక్షునికి ఒక లేఖ రాసిన మాట నిజమేనని, ఆ లేఖారాలను తాను చెప్పలేనంతకాలం అని పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీ అమెరికా పర్యటించిన పిమ్మట అనేక సమావేశం పునః ప్రారంభం సందర్భంలో అమెరికన్ పత్రికలు పాకిస్తాన్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్తా ప్రధాన మంత్రి దృష్టికి తేగా, తాను అమెరికన్ పత్రికలను చూడలేదనీ, అయితే భారతదేశ ప్రయోజనాలకు హానికరమైన ఏ పనికీ తాను అంగీకరించలేనని పదేపదే పదేపదే శ్రీమతి ఇందిరాగాంధీ సమాధానమిస్తూనేవనీ, వకీలు మిస్టుమూసే హర్షధ్వానాలతో లేచాయి

ఢిల్లీలో హంతకులను వెంటాడి పట్టుకొన్న విద్యార్థులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఢిల్లీలో ఒక కేషియర్‌ను కత్తితో పొడిచి అయిన వద్దగల రు. 32 వేల డబ్బును అపహరించి, పారిపోతున్న ఇద్దరు హంతకులను నడుపుకు కాలేజీ విద్యార్థులు వెంటాడి పట్టుకొన్న సాహసోపేతమైన ఉదంతం నేడు నిల్కైంది.

ఆ కాషియర్ బ్యాంకులో ఆ సొమ్మును డిపాజిట్ చేయడానికి తన ఆఫీసునుంచి బయటకు రాగానే ఆ ఇద్దరు హంతకులు అడ్డగించి తమకూడా తీసుకుని వెళ్ళగలమని బెదిరించారు.

అనుకున్న ఆ కారు ఎక్కిన పిదప, యూనివర్సిటీ సమీపంలోని నిర్జన పదేశానికి తీసుకువెళ్ళి కత్తితో ఆ కేషియర్‌ను పొడిచి, డబ్బును అపహరించుకొని కాలువలోకి పారిపోయారు.

ఈ దృశ్యాన్ని చూస్తున్న పలువురు విద్యార్థులు తమ కారుతో ఆ హంతకులను వెంటాడారు. ఆ రెండుకారులు మహాపేగాన కొంతదూరం వచ్చుకుపోయాయి. చివరకు విద్యార్థులు కారు ఆ హంతకుల కారును అడ్డగించి పట్టుకొన్నారు.

విద్యార్థులు హంతకులతో కొట్టాడినప్పుడు కత్తిపట్టి, ఒక హంతకుణ్ణి పట్టుకొన్నారు. మరొకడు ఆ డబ్బుసంచిని అక్కడే పారవేసి పారిపోయాడు.

తరువాత పోలీసులు రెండవ హంతకుణ్ణి కూడా పట్టుకొన్నారు.

బందరు డిపో నుండి ఆర్. టి. సి బస్ రవాణా పూర్తిగా బంద్

పని గంటలు పెంచినందుకు కార్మికుల అసమ్మతి చర్య

బందరు, ఫిబ్రవరి 15

పనిగంటలను సంబంధించిన వివాదం ఫలితంగా నేటి బందరు డిపోనుండి వివిధ ప్రాంతాలకు బయలుదేరవలసిన 80 ఆర్. టి. సి. బస్ బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి

ఈ నేల ఉదయమే రాష్ట్ర వ్యాప్తంగా ఆర్. టి. సి. డిపోలలో కార్మిక సంఘాలు మూడు రోజుల నిరాహారదీక్ష ప్రారంభించాయి. బందరు డిపోలోనూ ఆర్. టి. సి. కార్మిక సంఘాలు నిరాహారదీక్ష ప్రారంభించాయి.

ఇలా కొనసాగగా నేటి ఉదయం డిపో మేనేజర్ మెంటు ముందుగా తెలపకుండా పనిగంటలు పనిచేయిస్తే దృష్ట్యా ఆయా బస్సులను నడుపుకాలేమని కార్మికులు తెలియజేశారు. పరిస్థితి తీవ్రతరమైనదని కార్మికులు గ్రహించి, పనిచేసే సిబ్బందిని తీసివేసి నిర్వాహకులు ఇద్దరూ కలసి బస్సులను నడపడానికి ప్రయత్నించారు. కార్మికులు తమ ప్రయత్నాలను అడ్డుకున్నారు. ఈ అడ్డంకులు తొలగించి బస్సులను నడపడానికి నిరాకరించారు.

ఈ పరిస్థితి పరిణామంగా నేటి ఉదయం బందరు డిపోనుండి వివిధ ప్రాంతాలకు బయలుదేరవలసిన 80 ఆర్. టి. సి. బస్ బస్సులు ఎక్కడ నిలిచిపోయాయి.

నిన్నటి నుండి

దివి తాలూకాలో పార్టీ నిధి సమర్పణ

(1 వ పేజీ తరువాయి)

రాలేకపోతున్నారు. ఆయన స్థానే ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పీలం రాజశేఖర రెడ్డిగారు అ ఆనరల్ బాడీ సమావేశానికి హాజరవుతున్నారు. శ్రీ రాజశేఖర రెడ్డిగారికి రూ. 10 వేలు పార్టీ నిధిని సమర్పిస్తారు.

యార్లగడ్డలో

దివి తాలూకా యార్లగడ్డ గ్రామంలో 8-2-66 వతేదీన తాలూకాకమ్యూనిస్టు సమితి సమావేశం. స్థానికపార్టీ ముఖ్యులతో కలిసి పార్టీ నిధికి రు. 1116 వగ్గానాలు వేయించారు. గ్రామంలో ఇమీందారుపార్టీ సహకారం మంచి ఎన్నికలలో అనేక చిక్కులకు దుర్కి ఇబ్బందులకు గురిచేసినా, పార్టీ అభిమానులంతా శ్రీ రాజేశ్వరరావుగారు తాలూకాకు వస్తున్నారన్న వార్తతో పుత్సాహంపొంది, అరిగిన వెంటనే ఎరాళ- ఇచ్చారు.

రావివారి పాలెంలో

దివి తాలూకా, రావివారిపాలెంలో శ్రీయుతులు మాలెంపాటి భాస్కరరావు, హనుమాసుల వెంకటేశ్వరరావు, ముల్లుపెద్ది రామసుబ్బయ్య కంకణంనేని అచ్యుతరామయ్య బొందలపాటి వీరయ్య, శ్రీ రా దుర్గాప్రసాదరావుగారల నాయకత్వాన దళంగా ఏర్పడి పార్టీనిధికి రు. 1200 వసూలు చేశారు. పార్టీ విభేదాలు లేకుండా కట్టుకొన్న వారంతా పుత్సాహంగా పార్టీకినిధి ఏరాళాలు, ఇవ్వటం గమనార్హం.

మేకావారిపాలెంలో

దివి తాలూకా, మేకావారిపాలెంలో శ్రీయుతులు మాలెంపాటి భాస్కరరావు, హనుమాసుల వెంకటేశ్వరరావు, ముల్లుపెద్ది రామసుబ్బయ్య, నాదెళ్ళ రామకోటయ్య నాదెళ్ళ నాగయ్య, షుటపాల ప్రకాష్, రావి దురారావుగార్ల నాయకత్వాన దళంగా ఏర్పడి రు. 516 లు పార్టీనిధికి ఏరాళాలు వసూలు చేశారు. గ్రామపార్టీ ముఖ్యులు శ్రీ మేకాపాల వెంకయ్య. నీళారామయ్యగారు తోడ్పడ్డారు.

నడకుదురు సెంటర్

దివి తాలూకా, నడకుదురు, నాదెళ్ళవారిపాలెం, రామచుడుపాలెం గ్రామాలలో శ్రీ మాలెంపాటి భాస్కరరావు, హనుమాసుల వెంకటేశ్వరరావు, ముల్లుపెద్ది రామసుబ్బయ్య, నాదెళ్ళ వెంకటరత్నం, నాగయ్య రామకోటయ్య, కోగిరాపాటి నాగేశ్వరరావు, కుటుంబరావుగారు దళంగా ఏర్పడి 11 వ తేదీ ఒక్కరోజులో రు 1800/- పార్టీనిధికి ఏరాళంగా స్వీకరించారు. పార్టీ సభ్యులు, అభిమానులే గాక, చేతివృత్తులవారుకొనేవారు, పేదరైతులు నిధిర రాజకీయాన్ని చదువు గలవారుకూడా అడిగినంతనే వుదారంగా ఏరాళం ఇచ్చారు. ఈ మొత్తం ఈ నెల 17 వ తేదీన జల్లపల్లిలో జరిగే జనరల్‌బాడి సమావేశంలో సమర్పించబడుతుంది.

కప్తానుపాలెం

దివి తాలూకా కప్తానుపాలెం గ్రామంలో 13-2-66 న శ్రీ మాలెంపాటి భాస్కరరావు, శ్రీ రాని దుర్గాప్రసాద్, ముదివ వెంకటేశ్వరరావు గారలు దళంగా తిరిగి రు. 607 లకు వాగానాలు వేయించారు. యీ మొత్తం 17 వ తేదీన జరిగే జనరల్‌బాడిసమావేశంలో పార్టీనిధికి సమర్పించ బడుతుంది.

కాజ

కృష్ణాజిల్లా దివితాలూకా కాజ గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ నిధికి మూడువందల రూపాయలు వసూలుచేయడం జరిగినది. దీనిలో కాజ గ్రామ శివారు, రాచర్లపాలెం గ్రామమునుండి రు 400 రూపాయలు వసూలయ్యాయి రాచర్లపాలెం ఇది వరకు ఎప్పుడూ కమ్యూనిస్టుపార్టీ నిధికి వసూలు చేయడంలేదు. ఈ సంవత్సరం శ్రీ దోవేపూడి దత్తు శ్రీ తలపుల అనిశేషయ్యగార్ల కృషి వలన పై మొత్తము వసూలయింది.

పెడనలో పార్టీనిధి వసూళ్లు

కృష్ణా జిల్లా పెడన గ్రామంలో ఫిబ్రవరి 12, 13 తేదీలలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు దాసరి నాగభూషణరావు, తంగిరాల రామలింగయ్యగార్లు, తాలూకా కమ్యూనిస్టు నాయకులు మెట్టవీరయ్య, యర్రాబత్తి హుసేనాజీ, కోటయలయ్యగార్లు దళంగా పార్టీనిధి వసూళ్ళకు పూనుకున్నారు. సుమారు 50 మంది దాతలను కట్టుకున్నారు. యిప్పటికి రు800లు వాగ్దానాలు. అందులో రు 400 లు వసూళ్ళు జరిగాయి మరొక రు 300 లు వసూలుచేసి మొత్తం రు 1116 లు13వ తేదీన జిందులో జరిగే సభ సందర్భంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తంగిరాలేశ్వరరావుగార్కి సమర్పించాలనే పట్టుదలతో కృషి చేస్తున్నారు.

బొంబాయి ఇవర్ మైదానంలో పుక్‌దాల్ అడుగుతున్న 60 మంది అడ గాండ్లను నిషేధాజ్ఞలు ఉల్లంఘించి దిన నేరంక్రింద రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసింది.

NEW BOOK IN TUELGU

THE FIRST INDIAN WAR OF INDEPENDENCE,
1857, 1859, Marx - Engels

Marx's and Engels's work on the so-called Indian Mutiny of 1857 is both a sympathetic study and a carefu analysis of this first Indian War of Independence and is made up of articles mainly written by Marx (but with the collaboration of Engels) for the Newyork Daily Tribune in the 1850s.

Postage Extra Order from

Visalaandhra Publishing House,
Eluru Road Centre :: Vijayawada-2

Visalaandhra Book House,
Sultan Bazar :: Hyderabad.

ADMARK

ఆర్థికరంగంలో వ్యవసాయానికి సాన్నిహిత్యంకావాలి

ప్రణాళికామంత్రి శ్రీ అశోక్ మెహతా ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

వ్యవసాయరంగం దేశంలోని ఇతర ఆర్థిక రంగాలకు దూరంగా వుండిపోయిందనీ ఆ నిస్సంగత్వం తొలగేవరకూ దేశంలో వ్యావసాయిక వికాసం విజయం పొందజాలదనీ ప్రణాళికామంత్రి శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ అన్నారు.

మిగతా ఆర్థికరంగాల అభివృద్ధి వ్యవసాయోత్పత్తులమీద ఆధారపడివున్నదనీ ఆర్థికాభివృద్ధిని తెచ్చేది వ్యవసాయమేనని ఆయన అన్నారు.

ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో వ్యవసాయం గురించి వరసగా కొన్ని ఉపన్యాసాలిస్తూన్న శ్రీ అశోక్ మెహతా తన ప్రథమోపన్యాసంలో ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధి క్రమంలో వ్యవసాయం పాత్రనుగురించి ప్రసంగించారు.

"మార్కెటింగ్‌శాఖతో ఏ ప్రత్యేకసహకార రంగంతోనూ వ్యవసాయానికి సంబంధం లేదు. జాతీయాదాయంలో 50 శాతం వ్యవసాయంనుంచేవస్తు వుతున్నా దానికి అవసరమైన బ్యాంకింగ్‌వ్యవస్థతో కూడా దానికి సంబంధం లేదు

కనుకనే నియంత్రణతో పాటు ప్రత్యేక సహకార రంగాలన్నింటితో వ్యవసాయం పెనవేసుకుపోవాలి.

"సాంకేతిక, విజ్ఞానశాస్త్రాలనుపయోగిస్తే వ్యవసాయ ముందుకు దొర్లుకుపోతుంది. అలా చేయాలంటే అనేక శక్తులను మూకుమ్మడిగా పనిలో పెట్టాలి. ఏదో ఒకటి మాత్రమే ఆ పనిచేయలేదు. రాజకీయపక్షాలు పాపం అవేమి పనికిరావు.

"ఇంకమార్కెటింగ్ కొన్నాళ్లు 40-50 లక్షల మంది అవసరాలను మాత్రమే తీరవలేనా వున్నాయి. మిగతా జనాభా అ వ్యవస్థ దరిదాపులకు కూడా రాదు."

వ్యవసాయరంగం వెనుకనుండి వచ్చే వాస్తవాలను గురించి శ్రీ మెహతా వివరిస్తూ, ప్రణాళికలు అ ఒత్తిడులను మరోదశకుమళ్ళిస్తాయేగాని, పూర్తిగా రద్దుచేయవన్నారు.

వ్యవసాయ రాబడులతో సంబంధాలు పెట్టుకోగలిగేలుండుకు దేశవ్యాప్తంగా పరిపాలనా శాఖలను సృష్టించాలన్నారు.

"వ్యవసాయం వలన ప్రయోజనం పెరిగి నప్పుడే ఆర్థిక అభివృద్ధి మొత్తంగా సాగుతుంది. అలా జరిగేదాకా వ్యవసాయంలో పాలొనే జనసంఖ్య తగుతుంది. అ మేరకు అదన గా మిగిలిన జనం ఇతరరంగాలలోకి నడకొంటారు.

ఇతరశాఖలలో జరిపేపే గ్రామీణ తలపని పద్ధతులతో వ్యవసాయశాఖలోని కొత్త పద్ధతులకేదావుంది. వీటి ప్రభావంతో కలిసి పనిచేయాలి, ప్రభావం వీరి పని ఎవయంలో చూపే శ్రద్ధ భిన్నంగా వుంటుంది. ఆ రంగంలో పనిచేసే కోట్లమందికి దారికి తేవాలంటే కొత్త పద్ధతి దారియెక్క సమభావమూ, విశ్వాసమూ వుండాలి అన్నారు.

'విద్యుత్ కొరత తాత్కాలికమే'

శ్రీ జె. వి. నరసింగరావు ప్రకటన

తిరువరి ఫిబ్రవరి 13

ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యుత్ కొరత కొంత కాలం మాత్రమే వుంటుందనీ తర్వాత తీరిపోతుందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు నేడిక్కడ అన్నారు.

ప్రస్తుత కొరతవల్ల 30 శాతం విద్యుత్ కోత తప్పనివారి అయిందనీ, వ్యవసాయ పరిశ్రమ పథకాలకు కావలసిన విద్యుత్‌ను పెంచడానికి ఎంత ఆదు అయినా పరి చడానికి విద్యుత్‌బోర్డు ఆలోచిస్తున్నదని నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

దర్మల్ కేంద్రాలలో మూడు షిఫ్టులూ పని జరుగుతుందనీ, ఈ సంవత్సరం మే నాటికి ఈ కొరత ఉండబోదని ఆయన అన్నారు.

మే మాసానికి ముందు కొత్తగూడెంవద్ద 60 మెగావాట యూనిటు పని ప్రారంభిందవ జరుగుతుందని తర్వాత నాలుగు మాసాలకు ఇంకొకటి మూడు యూనిట్లు పనిచేస్తాయిని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే ఆంధ్రలో విద్యుత్‌రేటు అనుకూలంగా వున్నాయని ఆయన అన్నారు.

750 గ్రామాలకు విద్యుత్

వచ్చే సంవత్సరంలో ఆంధ్రలోని 750 గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయబడుతుందని గూడా ఆయన అన్నారు.

ఆంధ్రలో విద్యుత్ పరిస్థితిని గురించి దాని ఏ పరిణామ గురించి ప్రణాళికా సంఘ సభ్యులు ప్రొ॥ యస్. యన్. దాసర్ ఎన్నడు శ్రీ నరసింగరావుతో చర్చించి జరిపారు.

దాదాపు 5 కోట్ల రూపాయల ఖర్చుతో ఆంధ్రలో కొత్త అభివృద్ధి పథకాలను ప్రారంభి చడం జరిగిందనీ తి డు వత లో 5 లక్షల రూపాయలతో పని ప్రారంభించబడుతుందని శ్రీ నరసింగరావు అన్నారు.

వెద్య, ఆరోగ్య శాఖల విలీనీకరణ

ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 14

